# Visit of the Foreign Secretary to Russia (February 17-18, 2021)

February 18, 2021

---

# విదేశాంగ కార్యదర్శి రష్యా పర్యటన (ఫిబ్రవరి 17-18, 2021)

ఫిబ్రవరి 18, 2021

1. భారత్-రష్యా విదేశాంగ కార్యాలయ సంప్రదింపుల కోసం ఫిబ్రవరి 17-18 తేదీల్లో విదేశాంగ కార్యదర్శి శ్రీ హర్ష్ వర్ధన్ శ్రింగ్లా మాస్కోలో అధికారికంగా పర్యటిస్తున్నారు.

2. రష్యా విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ సెర్గీ లావ్రోవ్‌తో నిన్న విదేశాంగ కార్యదర్శి సమావేశమయ్యారు. ఇరుదేశాలకు అంగీకారయోగ్యమైన తేదీల్లో భారత్‌లో పర్యటించాల్సిందిగా భారత్ విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ పంపిన ఆహ్వాన పత్రాన్ని విదేశాంగ మంత్రి లావ్రోవ్‌కు ఆయన అందజేశారు. ఈ ఆహ్వానాన్ని లావ్రోవ్ ఆమోదించారు అలాగే సాధ్యమైనంత త్వరలోనే భారత్‌ను సందర్శించేందుకు తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

3. రష్యా డిప్యూటీ విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ ఇగోర్ మార్గులోవ్‌తో నిన్న జరిగిన సంప్రదింపుల సందర్భంగా, ద్వైపాక్షిక సంబంధాలకు చెందిన ప్రధానమైన అంశాలను ఇరుపక్షాలు సమీక్షించాయి అలాగే ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నాయి. వార్షిక ద్వైపాక్షిక సదస్సు సహా ఈ ఏడాదిలో అత్యున్నత స్థాయి చర్చలకు సంబంధించిన కార్యాచరణ (రోడ్‌మ్యాప్)పై ఇరు పక్షాలు అంగీకారం తెలిపాయి.

4. రష్యా డిప్యూటీ విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ సెర్గీ ర్యాబ్కోవ్‌తో విదేశాంగ కార్యదర్శి నేడు బహుళపక్ష అంశాలు మరీ ముఖ్యంగా నిరాయుధీకరణ మరియు ఆయుధాల వ్యాప్తి నిరోధం (నాన్-ప్రొలిషరేషన్) అంశాలపై కూలంకషంగా అభిప్రాయాలను పంచుకున్నారు.

5. రష్యా దౌత్య అకాడమీలో నిన్న తన మాటామంతీ సందర్భంగా, ప్రపంచవ్యాప్త పరిస్థితుల్లో భారత్-రష్యా భాగస్వామ్యం ప్రాధాన్యతను విదేశాంగ కార్యదర్శి ఉద్ఘాటించారు. ద్వైపాక్షిక అదేవిధంగా ప్రపంచ అంశాలకు

సంబంధించిన వివిధ విషయాలపై రష్యాకు చెందిన ప్రముఖ మేధోమథన సంస్థల నిపుణులతో నేడు జరిగిన భేటీలో మెరుగైన అభిప్రాయాలను విదేశాంగ కార్యదర్శి పంచుకున్నారు.

6. ఐక్య రాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ) అంశాలు మరియు విధానపరమైన ప్రణాళికపై డీజీ స్థాయిలో 15 ఫిబ్రవరి 2021న మాస్కోలో ఇరుపక్షాల మధ్య జరిగిన విదేశాంగ కార్యాలయ సంప్రదింపుల తర్వాత విదేశాంగ కార్యదర్శి పర్యటన చోటుచేసుకుంది.

7. ద్వైపాక్షిక సంబంధాల కోసం ఈ ఏడాది మరింత తీవ్రమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం కోసం భారత్ మరియు రష్యాల మధ్య సన్నిహిత, వ్యూహాత్మక, ప్రత్యేక మరియు విశేష భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడంలో ఈ పర్యటన ప్రయోజనకరంగా నిలుస్తోంది. 'ఆత్మనిర్భర్' కార్యక్రమంలో భాగంగా భారత్‌లో పెట్టుబడులకు రష్యా సంసిద్ధతతో సహా మన వ్యూహాత్మక సంబంధాలను కొత్త పుంతలు తొక్కించడానికి ఒప్పందాలు, అదేవిధంగా యూఎన్ఎస్సీలో తాత్కాలిక సభ్య దేశంగా, బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలకు సంబంధించి భారత్ ప్రస్తుత కాలవ్యవధి నేపథ్యంలో బహుళపక్ష వేదికల్లో సన్నిహిత సమన్వయానికి ఈ పర్యటన దోహదం చేస్తోంది.

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 18, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.